నిరుపయోగంగా నీటితొట్లు

- దాహార్తితో అల్లాడుతున్న పశువులు
- నిర్వహణను పట్టించుకోని అధికారులు
- ఆందోళన చెందుతున్న రైతులు

రాజాపేట : వేసవిలో పశువులు, మేకల,గొర్లు దాహార్తిని తీర్చేందుకు గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్లు నిరుపయోగంగా మారాయి. చెరువులు, కుంటల్లో నీరెండిపోవడం,నీటితొట్లలో నీరు లభించక మూగ జీవాలు దప్పికతో అలమటిస్తున్నాయి. మండలంలో గొర్రెలు 18375, మేకలు 5689 ,ఆవులు 6431, గేదెలు 3973 ఉన్నాయి. కాగా గ్రామాల్లో ఉన్న నీటితొట్లపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కొన్ని తొట్లు శిథిలావస్థకు చేరి కూలిపోయాయి. మరికొన్ని తొట్లలో పిచ్చి మొక్కలు మొలిచి వాటి జాడే కనపడకుండా పోయాయి. అక్కడక్కడ ఉన్న నీటితొట్లు ఉన్నా వాటిల్లో నీరు నింపాల్సి ఉన్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. నీటితొట్లలో నీరు నింపే ప్రయత్నాలు కూడా చేయడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. దీంతో మూగజీవాలకు నీరు దొరకక రోడ్ల వెంబడి ప్రవహిస్తున్న మురికి కాల్వల్లో దాహం తీర్చుకుంటున్నాయి. కలుషిత నీరు తాగి గొర్లు,


రాజాపేటలో వృథాగా ఉన్న నీటితొట్టి

మేకలు అనారోగ్యం బారిన పడుతున్నాయని రైతులు, పశుపోషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ ఎండ తీవ్రత పెరగడంతో పశువుల దాహార్తిని తీర్చడానికి పశు పోషకులు ఇబ్బందులు పడుతున్నారు. చెరువులు, కుంటలు, వాగులు,వంకలు పూర్తిగా ఎండిపోతుండడంతో తాగు నీటి కోసం పశువులు అల్లాడుతున్నాయి. కొంత మంది రైతులు పశువుల దాహార్తి తీర్చడానికి బోర్ వబావుల వద్ద నీటిని నిల్వగా ఉంచి పశువుల దాహార్తి తీర్చుతున్నారు. పశువుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాట్లు చేయాలని పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన ఫలితం లేకుండా పోయిందని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకుని పశువుల దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నీటి తొట్లకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. నీటితొట్లలో నిత్యం నీరు నింపేలా ప్రత్యేక చర్య తీసుకోవాలని పలువుర రైతులు కోరుతున్నారు.

నీటి వసతి కల్పిస్తాం



“మండల పరిధిలో ఉన్న నీటి తొట్లు శిథిలావస్థకు చేరాయి. శిథిలావస్థకు చేరినవాటిని రిపేరు చేయిస్తాం. అధికారుల దృష్టికి తీసుకెళ్లి నూతనంగా మరికొన్ని నీటి తొట్లు ఏర్పాటు చేసి నీటి వసతి కల్పిస్తాం. పశువుల దాహం తీర్చే ప్రయత్నం చేస్తాం.

–కృష్ణ, ఎంపీడీఓ, రాజాపేట

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతాం


కక్కిరేణిలో నిరుపయోగంగా ఉన్న వంతెనను పరిశీలిస్తున్న నాయకులు

రామన్నపేట : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. రామన్నపేట సమగ్రాభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాచైతన్య పాదయాత్ర సోమవారం ఇస్కిళ్ల, కక్కిరేణి, రంగమ్మగూడెం, ఎన్నారం, తుర్కపల్లి గ్రామాల్లో కొనసాగింది. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. ఎన్నారం బీటీరోడ్డుకు మరమ్మతులు చేయాలన్నారు. ఆసీఫ్‌నహర్ కాలువపై నిర్మించిన వంతెనను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హన్మంత్, గన్నెబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, బొడిగె రజిత, గోరిగె సోములు, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ, శానగొండ రాము, వనం ఉపేందర్, కల్లూరి నాగేష్, నీల ఐలయ్య, మెట్టు శ్రవన్, గంటిపాక శివ, కుమార్, ఈర్లపల్లి ముత్యాలు, పుట్టల ఉదయ్‌కుమార్, పల్లె సత్యనారాయణ, జనపాల లక్ష్మణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని బీజేపీ జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ అన్నారు. ఆలయ అభివృద్ధిలో ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం అంజనాపురి కాలనీలో ఇచ్చిన ప్లాట్లను కబ్జా చేస్తున్న వారిని సోమవారం బీజేపీ నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాట్లను కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో బెలిదె అశోక్, సురేష్, దేవేందర్, చిన్న, శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం


మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయికులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు పాంకుంట్ల బస్వయ్య, పెద్దల శ్రీను, మాజీ జాతీయ కార్యదర్శి నల్ల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, నాయకులు యాకరి నర్సింగ్‌రావు, కుక్క కుమార్, కుక్క స్వామి, వడ్డేపల్లి యాదగిరి, తంగడపల్లి భిక్షపతి, శాపాక భిక్షపతి, ఎడ్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూములు కాపాడాలి

భువనగిరిటౌన్ : పట్టణంలోని మీనానగర్‌లో గల సర్వే నంబర్ 963 వక్ఫ్ భూములను కాపాడాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండీమహామూద్ సోమవారం అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

భువనగిరి : మిడ్–లెవల్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డీఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ.. ఎంఎల్‌హెచ్‌పీ ఉద్యోగులు తన విధులతో పాటు ఇతర పనులు అదనంగా అప్పగించడం పట్ల వారిపై పనిభారం పెరుగుతుందన్నారు. కనీస వేతనం కింద రూ. 44వేలు ఇవ్వకుండా రూ. 29వేలు మాత్రమే చెల్లిస్తూ వారికి ఆర్థిక ఇబ్బందులు కలిగించడం అన్యాయమన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటూ పోరాటం చేస్తామన్నారు. అనంతరం డీఎంహెచ్‌ఓను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయ, ఉపాధ్యక్షులు చైతన్య, లావణ్య, ప్రధాన కార్యదర్శి జ్యోత్స్న, సహాయ కార్యదర్శి అనుష, అన్నపూర్ణ, కోశాధికారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు..

బొమ్మలరామారం : నేషనల్ హెల్త్ మిషన్ ఆయూష్ డిపార్ట్‌మెంట్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఆయూష్ ఫార్మసిస్ట్ సంఘం కార్యదర్శి శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను కలసి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షులు సుశీల, కోశాధికారి వీరేష్ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

మోటకొండూర్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లూరి ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం ఎంపీఓ చంద్రశేఖర్‌కు ధర్నాకు సంబంధించిన నోటీస్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో గోసంగి పరమేష్, బోగారం వీరస్వామి, బుగ్గ శ్రీశైలం, మారబోయిన అశోక్, సుదర్శన్ పాల్గొన్నారు.

రుద్రాల స్వామికి డాక్టరేట్


డాక్టరేట్ అందుకుంటున్న రుద్రాల స్వామి

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన రుద్రాల స్వామి యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్‌కౌన్సిల్ , గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ జర్మనీవారు అందించే గౌరవ డాక్టరేట్ సోమవారం పాండిచ్చేరిలో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్నందుకు డాక్టరేట్ అందించినట్లు రుద్రాల స్వామి తెలిపారు.

వంట సామాగ్రి బహూకరణ

మోత్కూరు : మోత్కూరులోని నూర్ మసీదులో నిర్వహిస్తున్న మదర్సా పాఠశాలకు సోమవారం ఆత్మకూరు(ఎం)కు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎండీ.షంషీర్ అలీ, అతని కుమారుడు హఫీజ్ ఆధ్వర్యంలో వంట సామాగ్రి బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎ.మతిన్, మదర్సా పాఠశాల ఇమామ్ అరుణ్‌రషీద్, మార్కెట్ డైరెక్టర్, మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి సమీర్, అధ్యక్షుడు ఇబ్రహీం, ఉపాధ్యక్షుడు అమీర్, కోశాధికారి ఖలీల్, గౌరవ అధ్యక్షుడు ఎండీ.మునీర్, సభ్యులు జానీ, అలిమోద్దిన్, సలీమ్ పాల్గొన్నారు.


వంట సామాగ్రి అందజేస్తున్న దాతలు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


రామన్నపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 2008–09 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్నమ్మ, ఫాతిమా, గీత, అండాలు, పద్మజ, సృజనకుమారి, అరుణశ్రీ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005–06 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆట, పాటలతో అలరించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు దాసరి యాదయ్య, వై.నర్సిరెడ్డి, వై.రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, బాలరాజులతో పాటు మాజీ సర్పంచ్ చాతరాశి అంజయ్యలను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సందీప్‌రెడ్డి, రవి, శివ తదితరులు ఉన్నారు.


మోత్కూరు : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

30న కవి సమ్మేళనం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మార్కండేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో ఈ నెల 30న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని త్రివేణి సాహితీ సంఘం, కేవీటీ స్పోర్ట్స్ క్లబ్, కల్పనా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు త్రివేణి సాహితీ సంఘం అధ్యక్షుడు గుంటి దయానంద్, ప్రధాన కార్యదర్శి గజ్జెల రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన వారికి ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. కవులు, సాహితీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బునాదిగాని కాలువ పనులు పూర్తి చేయాలి


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

వలిగొండ : బునాదిగాని కాలువ పనులు పూర్తి చేసి గోదావరి జలాలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాల్ రాజు అన్నారు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని ఎం. తుర్కపెల్లి నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యంతో బునాదిగాని కాలువ సామర్థ్యం పెంచడం లేదని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలు వదిలి రైతులకు సాగునీరు అందించాలని అన్నారు. సాగు నీటి ఎద్దడితో పంట పొలాలు ఎండిన రైతులకు పంట నష్టం కింద ఎకరాకు రూ.30 వేల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామీ, మెరుగు వెంకటేశం, కందడి సత్తి రెడ్డి, వాకిటి వెంకట్ రెడ్డి, మొగిలిపాక గోపాల్, కొండే కిష్టయ్య, కాల్కురి రాం చెంద్రమ్, బుగ్గ చంద్రమౌళి, రాదారపు మల్లేశం, నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా తిరుమలనాథ స్వామి కల్యాణోత్సవం


కల్యాణం జరిపిస్తున్న అర్చకులు


పట్టు వస్త్రాలు తీసుకుని వస్తున్న భక్తులు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల శ్రీ తిరుమలనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణ్నాన్ని ఆలయ వంశపారంపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనరసింహ చార్యులు సమక్షంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస రావు, తహసీల్దార్ పద్మసుందరి, ఎస్ఐ బుగ్గ శ్రీశైలం, ఏఈ సాదుల సాయిదీప్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మచ్చ నిర్మల మల్లాగౌడ్‌లు ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఎస్ఐ బుగ్గ శ్రీశైలం ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఓ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సుదీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్,మచ్చ బల్‌రామ్, శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, బల్‌రామ్, నాగరాజు గౌడ్, గుల్లని మహేష్, సాయి కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రథోత్సవం

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాలలో గల శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని సందర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, బొక్క జైపాల్‌రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ లక్ష్మీశ్రీనివాస్ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి అమలు చేయాలి

భువనగిరిటౌన్ : ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని వెంటనే అమలు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ అన్నారు. సోమవారం అఖిల భారత యువజన సమాఖ్య మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ విభజన హామీల అమలు కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా పల్లెపాటి వంశి, కో కన్వీనర్ గా ముదిగొండ ఠాగూర్, పుల్లకు శరత్ తేజ్, అంకం నగేష్, ముసునూరి చందు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, దాసరి లక్ష్మయ్య అరుణ్, నర్సింహ, శేఖర్, రాజు పాల్గొన్నారు.

అర్హులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి

అడ్డగూడూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా అర్హులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జక్క దయాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో రైతు సంఘం మండల మహాసభను నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలన్నారు. అనంతరం రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భానుగా సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సోలిపురం నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చెడిపల్లి రవీందర్, సహాయ కార్యదర్శిగా బొంగు లింగయ్య, కోశాధికారిగా జక్కుల దుర్గయ్య, సభ్యులుగా తుప్పతి లక్ష్మీనారాయణ, మహేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టేటి యాదగిరి , యానాల దామోదర్ రెడ్డి, చేడే చంద్రయ్య, రేకల శ్రీనివాస్, ఉప్పల శాంతి కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జక్క దయాకర్‌రెడ్డి

ఎంపీడీఓ కార్యాలయానికి తాళం వేసి నిరసన

బీబీనగర్: మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో గల ఇళ్లకు సంబంధించిన ఇంటి నంబర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ సీపీఎం నాయకులు సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయానికి తాళం వేసి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మ్యానువల్‌గా ఇంటి నంబర్లను జారీ చేసి ఇంటి పన్ను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయానికి తాళం వేసిన నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గాడి శ్రీనివాస్, సతీష్, శ్రవణ్, శంకర్, జంగయ్య, శ్రీకాంత్, రాజు, యాదమ్మ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీఓ కార్యాలయానికి తాళం వేసి ధర్నా చేస్తున్న నాయకులు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


సంస్థాన్ నారాయణపురం : సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మోత్కూరు: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని మాజీ సర్పంచ్ మరిపల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య అన్నారు. సోమవారం మండలంలోని పాలడుగు గ్రామంలో రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం గ్రామ ప్రత్యేక అధికారి, మండల పంచాయతీ అధికారి పైళ్ల జనార్దన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంతటి వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, నాయకులు బద్దం సత్తిరెడ్డి, కొంపెల్లి గోరయ్య, మిడిదొడ్డి పురుషోత్తం, కొంపెల్లి శ్రీరాములు, కొంపెల్లి నర్సయ్య, మారయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రూ.10లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ గుత్త ఉమాదేవిప్రేంచందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కరెంటోత్ శ్రీనునాయక్, ఉప్పల లింగస్వామి, మందుగుల బాలకృష్ణ, రాచకొండ రమేష్‌బాబు, నోముల మాధవరెడ్డి పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి


వరి పొలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురంను కరువు మండలంగా ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి డిమాండ్ చేశారు . మండల కేంద్రంలో సోమవారం ఎండిన వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట ఎండిపోయిన నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేల పరిహారం అందించాలని కోరారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, జక్కలి రాజు, భాస్కర్ నర్సింహ, వంగరి రఘు, సుర్వి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక

భువనగిరి : మండలంలోని నమాత్‌పల్లి గ్రామ పరిధిలోని పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయం కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. కమటీ చైర్మన్‌గా రావి సురేందర్‌రెడ్డి, సభ్యులుగా పబ్బతి ఉప్పలయ్య, సురపంగ పద్మనరసింహ, ఎల్లంల జంగయ్య, బత్తిని సుధాకర్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీకి దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మీ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పవన్‌కుమార్ శర్మ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జీవిత బీమాపై అవగాహన

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మన గ్రోమోర్ ఆధ్వర్యంలో సోమవారం సమ్మర్ కూల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు జీవిత బీమాపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ జీవిత బీమా కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా మార్కెటింగ్ మేనేజర్ జానకయ్య, గ్రోమోర్ మేనేజర్ మధుకుమార్, సిబ్బంది వేణు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

తాజ్‌పూర్‌లో ఇఫ్తార్ విందు


భువనగిరి : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు, నాయకులు

భువనగిరి : మండలంలోని తాజ్‌పూర్‌లో రంజాన్ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని మసీదులో సోమవారం రాత్రి ఇఫ్తార్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల లింగస్వామి, కొన్‌రెడ్డి నర్సింహ, మందుగుల బాలకృష్ణ, రషీంషరీఫ్, ఖైసర్ పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల తనిఖీ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని రేషన్ దుకాణాలను సోమవారం తహసీల్దార్ వి. లావణ్య తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను పరిశీలించారు. ఆమె వెంట ఆర్ఐ వై. మల్లికార్జున రావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.


రేషన్ దుకాణంలో తనిఖీ చేస్తున్న తహసీల్దార్ వి. లావణ్య

దివ్యాంగులకు ఇంటర్వ్యూలు

ఆత్మకూరు(ఎం): దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అందిస్తున్న వందశాతం సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జె. రాములు నాయక్, సీడీపీఓ జోత్స్న సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 శాతం సబ్సిడీ రుణాల కోసం 53మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకోగా 45మంది దివ్యాంగులు ఇంటర్వ్యూకు హాజరైనట్లు తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరైన వారిలో ముగ్గురిని ఎంపిక చేసి ఏడాదికి ఒకరు చొప్పున రూ. 50లను 100 శాతం సబ్సిడీ అందచేస్తామన్నారు. ఇంటర్వ్యూలో సూపరింటెండెంట్ లోకేశ్వర్‌రెడ్డి, సూపర్‌వైజర్‌లు జ్యోతి, షమీమ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : వికలాంగుల ఆర్థికసాయం కోసం దరఖాస్తున్న దివ్యాంగులకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ మండలానికి వికలాంగుల ఆర్థిక సాయం కింద రూ. 50వేల విలువైన ఒక యూనిట్ మంజూరైందని తెలిపారు. 27మంది దరఖాస్తు చేసుకోగా.. వారి విద్యార్హత, ఆర్థిక సామాజిక తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని అర్హులైన లబ్ధిదారుడిని ఎంపిక చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. అదేవిధంగా మున్సిపల్‌కు మంజూరైన ఒక యూనిట్‌కు మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలను నిర్వహించారు. 13 మంది దరఖాస్తు చేసుకోగా 11 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, సీడీపీఓ శైలజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, శ్రీదేవి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మేడి మాధవి, హెల్పర్ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం


ధ్వజారోహణంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీఅలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవ వేడుకలు సోమవారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా ధ్వజారోహనం, హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నాగిళ్ల రామచంద్రం, ప్రధానకార్యదర్శి ఊదరి శంకర్, ఎలకరాజు నాగరాజు, చింతల ప్రభాకర్‌రెడ్డి, కానుగు శేఖర్, బత్తుల శ్రీశైలం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, చిక్కా నరసింహ, బాల్యం వెంకటాచలపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధరల పట్టిక ఏర్పాటు చేయాలి

మోత్కూరు : జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో, డాక్యుమెంట్ సెంటర్లలో ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికల బోర్డులను ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధిక వసూళ్లకు పాల్పడుతున్న అధికారులపై, డాక్యుమెంట్ రైటర్లపై విచారణ జరపాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కురుమేటి యాదయ్య, మెతుకు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

డీసీపీని కలిసిన లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు

భువనగిరి: డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన అక్షాంశ్ యాదవ్‌ను సోమవారం లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సంతోష్‌నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్‌నాయక్, నాయకులు అరుణ్‌నాయక్, సమూధర్‌నాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.